AYUDU PADULU - An Anthology





అయిదు పదులు
50
యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

**AYUDU PADULU**

An Anthology

Edited by

**Parvataneni Subba Rao**

Publication

**24th November, 2003**

Concept & Design :
**Challagulla Harsha**

Typesetting:

**Siva Datta Graphics**

Ph: 23756406

Printers :

**Sri Sairam Printers**

Lakadi-ka-pul

Hyderabad.

Published by:
**Lok Nayak Foundation,**
Visakhapatnam - 530 003.





డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ జనకులు

# అభినందనలు

10
**ఎందుకీ అయిదు పదుల సంబరం...?**
*పర్వతనేని సుబ్బారావు*

13
**యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సాహితీ ప్రస్థానం**

26
**"అంతర్ముఖం"**

52
**ఉభయ భాషల సమన్వయ స్వర్ణసేతువు**
*డా॥ సి.నారాయణరెడ్డి*

54
**చెయ్యి తిరిగిన రచయిత**
*అక్కినేని నాగేశ్వరరావు*

55
**శుభాకాంక్షలు**
*పి.వి.నరసింహారావు*

56
**ఇంతటి వాడవుతాడని ఊహించలేదు**
*ముప్పవరపు వెంకయ్యనాయుడు*

57
**అజాతశత్రువు**
*నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి*

58
**విలక్షణ వ్యక్తి లక్ష్మీప్రసాద్**
*నందమూరి హరికృష్ణ*



60
**అభినందన ఆకాంక్ష**
*డా॥ కంభంపాటి హరిబాబు*

63
**వారితో ఉంటే సమయం తెలియదు**
*ఎం.వి.వి.ఎస్.మూర్తి*

64
**బహుముఖ ప్రజ్ఞాశాలి**
*కింజరపు ఎర్రంనాయుడు*

66
**అసాధ్యుడు**
*డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు*

68
**అతడు సోదరుడు, హితుడు, సన్నిహితుడు**
*ఎం.మోహన్‌బాబు*

70
**సాహితీమూర్తి, స్నేహశీలి వైఎల్‌పి**
*జయప్రద*

72
**ఎదురీతతో ఎగిసిపడే కెరటం... యార్లగడ్డ**
*ఎల్.రత్తయ్య*

75
**బహుముఖ ప్రజ్ఞాశాలి**
*ఊర్వశి శారద*

76
**మా వైయల్పీ**
*డా॥ యలమంచిలి శివాజీ*

79
**పాండిత్యం, రాజకీయ చతురత**
*జస్టిస్ జె.చలమేశ్వర్*

80
**నిష్కల్మషమైన మిత్రుత్వం**
*ద్రోణంరాజు సత్యనారాయణ*

82
**విశిష్ట వ్యక్తి - డా॥ లక్ష్మీప్రసాద్**
*మండలి బుద్ధప్రసాద్*

84
**శతపత్రశ్రీకి శతాయుష్షు**
*డా॥ కాసరనేని సదాశివరావు*

86
**ఉత్తర దక్షిణాలకు వారధి**
*రాజాన రమణి*

87
**పంచదశక 'పద్మశ్రీ' యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**
*గొరిజవోలు పాండురంగారావు*

88
**ఏ పనినైనా తపస్సులా చేపడతారు**
*సి.నరసింహారావు*

91
**స్నేహశీలి, చతురుడు**
*కొండుభట్ల శ్రీరామచంద్రమూర్తి*

92
**మనసులోని మాటకు మరిచిపోలేని అర్థం**
*ఎ.కృష్ణారావు*

94
**అరుదైన వ్యక్తిత్వం**
*సిహెచ్.వి.ఎమ్. కృష్ణారావు*

97
**ఆయన కృషి చాలకాలం సాగాలి**
*శివలెంక రాధాకృష్ణ*

98
**చక్కటి స్నేహశీలి**
*జి.కృష్ణమోహన రావు*

100
**స్నేహశీలి వై.ఎల్.పి.**
*కె.కైలాష్*

102
**స్నేహమే ఆయనకు పంచప్రాణాలు**
*ఎస్.టి.జి. శ్రీధర్*

104
**నాకు తెలిసిన వైయల్పీ**
*ఎం. అయ్యేశ్వర రావు*





106
**మంచి మనసున్నవారు**
*బి.ఎస్.ఆర్.కృష్ణ*

108
**పదాల కూర్పరి - రాజకీయ నేర్పరి - మా వైయల్పీ...**
*ఎన్.రతన్‌బాబు*

112
**స్నేహసుధ**
*యన్నార్ చందూర్*

114
**సాహిత్య వారధి**
*మాలతీ చందూర్*

117
**విశేష ఖ్యాతి పొందారు**
*డా. జి.వి.జి. కృష్ణమూర్తి*

118
**గురువులను మించిన శిష్యుడు**
*డా॥ భీమసేన్ నిర్మల్*

120
**బాధ్యత గల ఆచార్యులు**
*యార్లగడ్డ రాజగోపాలరావు*

122
**ఆప్తమిత్రుడు - వైయల్పి**
*పొట్లూరి శ్రీమన్నారాయణ*

125
**ఉభయ భాషా పండితులు**
*వి.ఎల్.ఇందిరాదత్*

126
**అన్నయ్య అంటే ఎంతో ఇష్టం!**
*ఘజల్ శ్రీనివాస్*

128
**ఆత్మబంధువు**
*టి.డి.ప్రసాద్*

131
**అక్షర శిల్పి**
*పోలవరపు కోటేశ్వరరావు*

132
**నాటి మా పెదబాబే నేటి మన వైయల్పీ**
*డా॥ వెన్నా వల్లభరావు*

136
**ఎంత చెప్పినా తక్కువే!**
*కొమ్మన గంగాధర తిలక్*

139
**స్నేహశీలి యార్లగడ్డ**
*భీమవరపు సాంబిరెడ్డి*

140
**'ఇంతింతై వటుడింతయై'**
*శ్రీ కొచ్చర్లకోట వెంకటసుబ్బారావు*

143
**అజాత శత్రువు - మీడియా మిత్రుడు**
*డా॥ బాబివర్ధన్*

144
**కర్మయోగి డా॥ యార్లగడ్డ**
*ఆచార్య పి.ఆదేశ్వరరావు*

152
**పండిత ప్రకాండులు 'పద్మశ్రీ' డా॥ యార్లగడ్డ**
*ఆచార్య లకంసాని చక్రధరరావు*

154
**హిందీ, తెలుగు భాషలకు వారథి**
*ప్రొఫెసర్ పి.వి.యస్.రామారావు*

156
**ప్రజ్ఞాశాలి డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**
*ఆచార్య జి.సుందరరెడ్డి*

160
**అభినందన తులసీదళం**
*డా. బండ్లమూడి ఆంజనేయులు*

162
**రచనా - రాజకీయం వన్ బై టూగా 'వైయల్పీ'**
*ఆచార్య చందు సుబ్బారావు*

164
**మంతుకెక్కిన మొనగాడు మా లక్ష్మీప్రసాదు**
*ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు*



166
**పద్మశ్రీ సరస్వతీప్రసాద్**
*డా॥ కూచిపూడి వెంకటలక్ష్మీ కామేశ్వరి*

169
**హిందీ సాహిత్యంలో తెలుగు వెలుగు**
*ప్రొఫెసర్ ఎస్.ఎం.ఇక్బాల్*

170
**తెలుగు హిందీ సాహిత్యాల వారథి యార్లగడ్డ**
*డా॥ పర్వతనేని సుబ్బారావు*

175
**సంస్కార ధీమంతుడు, 'పద్మశ్రీ'మంతుడు మా లక్ష్మీప్రసాద్**
*ఎన్.శేషగిరిరావు*

176
**హిందీ తెలుగు సాహిత్యాల వారధి డా॥ లక్ష్మీప్రసాద్**
*ఆచార్య కె.యస్.చలం*

178
**సాహిత్య పిపాసి పద్మశ్రీ యార్లగడ్డ**
*డా॥ ఎస్.వి.భాస్కరరావు*

184
**దశాబ్ది మిత్రుడు**
*ప్రొఫెసర్ ముమ్ము ముత్యాలనాయుడు*

187
**'హిందీ అతని భాష తెలుగు అతని శ్వాస'**
*మాచవరం వేంకట చెంచురామ మారుతి సుబ్బరాయశర్మ*

188
**మేరువంత మణికి రేణువంత కాంచనం**
*'భారతీభూషణ' రాంభట్ల నృసింహశర్మ*

190
**రాజకీయవేత్తలకే ఆచార్యుడు**
*ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు*

192
**ప్రతిభామూర్తి వైయల్పీ**
*డాక్టర్ గుమ్మా సాంబశివరావు*




# ఎందుకీ అయిదు పదుల సంబరం...?

ఓ శుభోదయాన, సాగరతీరాన నడుస్తూ మిత్రులతో 'మన వయ్యాల్పికి అయిదు పదులు నిండుతున్నాయి. ఏదయినా చేస్తే బాగుంటుందేమో' అన్నాను.

చాలా మంచి ఆలోచన. వెంటనే ఆచరణలో పెడదామన్నారు మిత్రులు.

అంతవరకు బాగానే ఉంది. వయ్యాల్పికి ఇలాంటివి ఇష్టముండవు. ఎవరొప్పిస్తారన్నాను.

ఎంతనయినా మేనమామవి. పైగా గురువ్వి. ఎలా ఒప్పిస్తావో నీ ఇష్టం అంటూ భారం నా మీదే వేశారు.

సరే అన్నానే కాని నాకుండే భయాలు నాకున్నాయి. తిట్లు తినటానికయినా సిద్ధమయ్యాను.

అవకాశాన్ని చూసుకొని అల్లుడూ! అయిదు పదుల సంబరం చెయ్యాలంటున్నారు మిత్రులన్నాను.

తప్పకుండా చేద్దాం! ఎవరికి? అన్నాడు.

ఎందుకు, ఏమిటి? ఎవరికి? అని అడక్కుండా ఎవరేది చెప్పినా చెయ్యాలనే మనస్తత్వం వయ్యాల్పిది.

నా గొంతులో పచ్చివెలక్కాయ పడింది.

నా పద్ధతిలో చిన్నగా గొణిగాను. నీకే... ... అంటూ, ఆశ్చర్యపడటం ఆయనవంతయింది. ఏం సాధించానని... ...? అన్నాడు.



కొంచెం ధైర్యం వచ్చింది.

చెప్పుకుంటూ పోయాను.

చాల్లే! అవి ఎవరయినా చేసేవే! నాకు అవకాశాలు వచ్చాయి. అంతే... ... అన్నాడు.

అవకాశాలు ఎంతో మందికి వస్తాయి. కాని అందిపుచ్చుకొని ముందుకెళ్ళగలిగేది కొందరే.

ఆ కొందరిలో నువ్వు... ... అంటుండగానే

అయితే ఏం చేద్దామనుకుంటున్నారు? అన్నాడు.

'మిత్రులంతా కలసి ఒక పెద్ద అభినందన సభను ఏర్పాటుచేసి, ఒక సంచికను తీసుకురావాలనుకొంటున్నాం' అన్నాను.

'ఏమీ వద్దు. ఆరోజు అందరం కలుసుకొని కలసి భోంచేద్దాం' అన్నాడు.

అదీ, ఇదీ చెప్పి ఎట్టకేలకు ఒక అభినందన సంచికను తీసుకురావడానికి ఆయనని ఒప్పించటానికి తాతలే దిగివచ్చారు.

ఆ విషయంలో ఆయనతో సరే అనిపించుకొన్నాను. వెంటనే కార్యాచరణలోకి దిగిపోయాను.

నాకు తెలిసినంత వరకు ఆయనకు హితులు, సన్నిహితులు, స్ఫూర్తిదాతలు... ... అందరికీ ఉత్తరాలు రాశాను. 'వయ్యాల్పితో మీకున్న బాంధవ్యాల్ని పంచుకోమని.'

ఎంతో మంది నన్ను అభినందించారు.

మొట్టమొదట సందేశం ఇందిరాదత్ గారి నుంచి వచ్చింది. మహదానందపడ్డాను.

ఆ తర్వాత వరసగా వచ్చాయి. వస్తూనే ఉన్నాయి.

ఈ సంచికలో వయ్యాల్పి గురించి ఎంతో మంది ఎన్నో చెప్పారు. నాకూ రెండు మాటలు చెప్పాలని ఉంది.

1953, నవంబరు 24న జన్మించిన వయ్యాల్పి చిన్నప్పుడు చాలా మందిలాగానే కష్టపడ్డాడు. కష్టాల్లోనే కసి పెంచుకున్నాడు, ఎవరిమీదా కాదు. విద్యార్జన చెయ్యాలి - దానితోనే ఏదయినా సాధించాలని - ఇంట్లోని వాతావరణం అంది వచ్చింది.

పసిప్రాయంలోనే హిందీ పరీక్షలన్నీ పాసయ్యాడు. ట్యూషన్లు చెప్పాడు. తన కళాశాల ఫీజులు తాను కట్టుకోవడానికి తనే సంపాయించుకొన్నాడు.

ఇంతలో 1972, జై ఆంధ్ర రాష్ట్రోద్యమం, విద్యార్థి లోకం ఉవ్వెత్తున ఎగిసి పడింది.

అలా ఉద్యమించిన విద్యార్థి లోకం నుంచి ఉద్భవించిన అలనాటి నాయకులే మన వయ్యాల్పి, వెంకయ్య నాయుడు, హరిబాబు, యలమంచిలి శివాజీ... ... ప్రభృతులు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో ఎమ్.ఏ. (హిందీ), ఆ తర్వాత నందిగామ, ఆంధ్ర లయోల కళాశాలల్లో ఆ తర్వాత ఏ.యూ.లో అధ్యాపక వృత్తి, హిందీ, తెలుగులలో డాక్టరేట్ పట్టాలు పొందడం.

ఆచార్యుడిగా అందరి మెప్పునూ పొందడం, పరిశోధనా రంగంలో అత్యున్నత శిఖరాల నధిష్ఠించి, అతి పిన్న వయసులో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' బిరుదులు పొందడం... ... ఈ మధ్యలో భారత ప్రభుత్వం అత్యున్నత పెద్దల సభకు ఎన్నిక కావడం - జీవిత సోపానంలో కొన్ని మైలురాళ్ళు మాత్రమే.

ఈ అయిదు పదుల అతిరథుని 'సౌజన్య' మూర్తిమత్వానికి తార్కాణం ఆయన నివాస భవనం - 'శివరామ'కృష్ణులనే భేదం లేకుండా నిత్యం సాహిత్య చర్చలకది ఆలవాలం -

ఇదీ వయల్పి పదిల పర్చుకొన్న 'సాహితీ' వ్యక్తిత్వం.

సరస్వతీదేవి ముద్దుల తనయుడన్నారు కొందరు.

హిందీ - తెలుగు సాహితీ కళామతల్లుల ముద్దుబిడ్డడన్నారు ఇంకొందరు.

ఉత్తర - దక్షిణ భారతాలకు సాంస్కృతిక రాయబారన్నారు మరికొందరు.

ఎవరేమన్నా - అభ్యుదయ భావాలకు నెలవు ఆయన మనస్సు -

ఈర్ష్య, అసూయలకు దూరంగా ఉంటూ - చేతనయితే పదిమందికి సాయం చేస్తూ - ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే స్వభావంతో ముందుకు మునుముందుకు సాగిపోతున్నాడు వయ్యల్పి.

ఇంతకీ ఈ సంబరమెందుకో నేను చెప్పనేలేదు కదూ!

వయ్యల్పి ఒక సభలో సంవత్సరానికొక పుస్తకం రాస్తానన్నాడు.

మరొక సభలో 'పద్మభూషణ్' అందుకోవడానికి అయిదు సంవత్సరాల లక్ష్యమన్నాడు.

ఇలా వయ్యల్పీకి ఎన్నో లక్ష్యాలున్నాయి.

తన జీవితం నవతరానికి నాంది కావాలి - యువతరానికి స్ఫూర్తి కావాలి - భావితరానికి భవితవ్యాన్ని నిర్దేశించాలి.

అందుకే అందరం 'వయ్యల్పీ' నిండు నూరేళ్ళ జీవితం ఆనందమయంగా గడపాలని ఆశీర్వదించుదాం - మనలో కొందరమయినా ఉంటే మరో అయిదుపదుల పండుగ జరుపుదాం.

నామమాత్రపు సంకల్పం మాత్రమే నాది. సహకారం ఎందరిదో.

ఒక వెంకయ్య నాయుడు, ఒక సి.నా.రె., ఒక కోనేరు రామకృష్ణారావు, ఒక విజ్ఞాన్ రత్తయ్య, ఒక మోహన్‌బాబు, ఒక హరిబాబు... ... ఇలా ఒకరేమిటి - ఎందరో మహానుభావులు - అందరికీ శతసహస్ర వందనాలు.

**- పర్వతనేని సుబ్బారావు**






# యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సాహితీ ప్రస్థానం

**కొం**దరు కృషి చేయరు, పదవికోసం మాత్రం పాకులాడతారు. కొందరు కృషి చేస్తారు కాని పదవి కోసం పాకులాడరు. మరికొంత మంది కృషిచేస్తూ పదవి కోసం ప్రయత్నిస్తారు. అయితే కొందరి కృషి కృషిగానే మిగిలిపోతుంది. వెలుగులోకి రాదు. అదే కృషితో కొందరు కీర్తిశిఖరాలను అందుకుంటారు. అలాంటివారు సాధనా రంగంలో వేసిన ప్రతి అడుగు సిద్ధికి సోపానమౌతుంది. ఇందులో మూడో కోవకు చెందినవాడు యార్లగడ్డ.

పదికాలాలు నిలిచే ప్రామాణికమయిన గ్రంథ రచన చెయ్యాలంటే సర్వతోముఖమయిన పాండిత్యం కావాలి. నవనవోన్మేషమయిన ప్రతిభ కావాలి. పరిశోధనలో పాటవమూ, సత్యాన్వేషణలో తత్పరతా, పరిశ్రమలో ఉత్సాహమూ, నిజాయితీతో కూడిన అవగాహన, ప్రగతి దృక్పథమూ, పక్షపాతం లేని తీర్పూ కావాలి. ఇదిగో ఇవన్నీ మూర్తీభవించిన సాహితీ పిపాసి లక్ష్మీప్రసాద్.

## సరస్వతీ మానస పుత్రుడు

ఎన్నో రంగాలలో విశ్వవిఖ్యాతులయిన విశిష్ఠ వ్యక్తులు కొందరుంటారు. అయితే వారు ఆయా రంగాలలో మాత్రమే నిష్ణాతులయి ఉంటారు. కాని అనేక రంగాలలో సిద్ధాంతం కోసం ప్రాణంపెట్టే వ్యక్తి. ఇష్టంలేని వాటిని ముఖప్రీతి కోసం ఇష్టమున్నట్లు నటించడం మాత్రం చేతకానివాడు. ఇలాంటి విషయాలలో దేవుడితో అయినా సరే సమరానికి సిద్ధం అంటాడు. ఇలాంటి ముక్కుసూటి తనం ఆయనకు ఎన్నోసార్లు ఇబ్బందుల్ని తెచ్చిపెట్టినా తన విధానాలను మాత్రం మార్చుకోవడం చేతకానివాడు.



## సాహిత్య అరంగేట్రమ్

**జాతినేత జయప్రకాష్:** విద్యార్థిగా ఉన్నప్పుడే 'జాతినేత జయప్రకాష్' అనే పుస్తకాన్ని రాసి ప్రచురించాడు. ఇదే ఆయన తొలి సాహిత్య అరంగేట్రమ్. కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు జయ ప్రకాష్ నారాయణ సోషలిస్టు భావాలు యార్లగడ్డ మీద ఎంతో ప్రభావాన్ని చూపాయి. ఆనాడే జయ ప్రకాష్‌ని జాతినేతగా అభివర్ణించిన యార్లగడ్డ తన భావిజీవితంలో రాజకీయంగా అంత ఎత్తుకు ఎదుగుతానని తాను కూడా అను కొని ఉండడు.














ఇంకా ఈ మేధావి కలం నుంచి సప్తస్వరాలు, 21వ శతాబ్దంలోకి, వర్తమాన రాజకీయ దుస్థితి, కెరటాలు, వేదనాభరితం - అబలా జీవితం, ఆధునిక తెలుగు కవిత లాంటి గ్రంథాలు, ఆలూరి బైరాగి - గజానన్ మాధవ్ ముక్తిబోధ్ కవిత్వాల తులనాత్మక పరిశీలన (పరిశోధనా గ్రంథం), తమస్, యయాతి, అద్వానీ














జైలుడైరి, కె.ఆర్.నారాయణన్ 'భారత్-అమెరికా' (అవగాహనా వ్యాసాలు) మొదలయిన అనువాద గ్రంథాలు, అసాధారణ నేత అటల్ బిహారీ, హరివంశరాయ్ బచ్చన్ ఆత్మకథ, హిందీ సాహిత్య చరిత్ర మొదలైన 22 గ్రంథాలు తెలుగులోనూ, హిందీ కవితకో ఆంధ్రోంకీ దేన్, కవిరాజ్ త్రిపురనేనికే దో పౌరాణిక్ నాటక్, జ్ఞానపీఠ్ పురస్కార్ విజేత డాక్టర్ సి.నారాయణరెడ్డి మొదలైన ఎనిమిది పుస్తకాలు హిందీలోను ఇప్పటివరకు వచ్చాయి.

బహుముఖీనమయిన ప్రతిభా పాటవాలు ప్రదర్శించే వ్యక్తులు చాలా అరుదు. అలాంటి అరుదయిన వ్యక్తే లక్ష్మీ ప్రసాద్. ఆయనొక వికసించిన విజ్ఞానపద్మం. సాహిత్యమే ఆయ నకు శ్రీ (సంపద). అనునిత్యం తన సాహితీ వివేచనతో కొత్త ఒరవళ్ళను సృష్టించే సరస్వతీ మానసపుత్రుడు. అందుకే ఆయ నను వరించింది 'పద్మశ్రీ' పురస్కారం.





**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=583**